క్లుప్తంగా

త్రైత సిద్ధాంత క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శ్రీదేవి

తుగ్గలి: ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల దివ్య ఆశీస్సులతో రూపొందించిన త్రైత సిద్ధాంత తెలుగు క్యాలెండర్‌ను మంగళవారం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి తుగ్గలిలో ఆవిష్కరించారు. ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన ఈ జ్ఞాన తెలుగు కాలసూచికలో ఎన్నో భగవద్గీత వచనాలను జోడించి అందరికీ అర్థమయ్యేలా సరళమైన భాషలో రూపొందించినట్లు ప్రబోధానంద సేవా సమితి సభ్యులు చెప్పారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి తమ పూర్తి మద్దతు ఉంటుందని సమితి సభ్యుడు చంద్ర తెలిపారు.

నేడు ఆలూరుకు కలెక్టర్ రాక

ఆలూరు రూరల్: ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ నిమిత్తం బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సృజన ఆలూరుకు రానున్నట్లు ఆలూరు అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాము నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆలూరు నియోజకవర్గంలోని అన్ని గుర్తింపు పొందిన పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు/వారి ప్రతినిధులు ఉదయం 10 గంటలకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో హాజరు కావాలన్నారు. ఈవీఎంల ర్యాండమైజేషన్ కార్యక్రమానికి అన్ని మండలాల తహసీల్దార్లు హాజరుకావాలని ఆర్ఓ పేర్కొన్నారు.

వైభవంగా వసంతోత్సవం


బిణిగేరిలో రంగులు వేసుకుంటూ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఊరేగిస్తున్న గ్రామస్తులు

ఆస్పరి: మండలంలోని బిణిగేరిలో ఆంజనేయ స్వామి, శంకరబండలోని లింగమేశ్వర స్వామి ఉత్సవాలు మంగళవారం వసంతోత్సవంతో ముగిశాయి. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో రంగుల బిందెలకు పూజలు చేసి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. అనంతరం బిణిగేరిలో ఆంజనేయ స్వామి విగ్రహాన్ని, శంకరబండలో లింగమేశ్వర స్వామి పల్లకీని ఊరేగిస్తూ వసంతోత్సవాన్ని నిర్వహించారు.

శ్రీశ్రీ కవిత్వం యువతకు ప్రేరణ

పత్తికొండ రూరల్: మహాకవి శ్రీశ్రీ అందించిన అభ్యుదయ భావ కవిత్వం నేటి యువతకు ప్రేరణ అని గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి కాటం ప్రకాశ్ అన్నారు. మంగళవారం స్థానిక శాఖ గ్రంథాలయంలో అభ్యుదయ రచయితల సంఘం జిల్లా కార్యదర్శి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శ్రీశ్రీ జయంతి సందర్భంగా పలువురు కవులు, కళాకారులు మహాకవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సవ్వప్పగారి ఈరన్న రచించిన అంతరాత్మ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల పదవీవిరమణ పొందిన రాంకుమార్‌ను శాలువా, పూలమాలలతో సత్కరించారు.

వాహనాల తనిఖీ


వాహనం తనిఖీ చేస్తున్న సీఐ శ్రీనివాసులు

దేవనకొండ: మండల కేంద్రం సమీపంలోని టర్నింగ్ వద్ద సీఐ శ్రీనివాసులు తన సిబ్బందితో కలిసి మంగళవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేసి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్లరాదని, అత్యవసరమైన ఆధారాలను చూపించాల్సి ఉంటుందని సీఐ తెలిపారు.

ఆకట్టుకున్న బసవేశ్వర పురాణ ప్రవచనం


ప్రవచనం చెబుతున్న పండితుడు

హొళగుంద: స్థానిక సిద్దేశ్వరస్వామి ఆలయ ఆవరణంలో మంగళవారం రాత్రి కల్బుర్గి శ్రీశరణ బసవేశ్వరస్వామి పురాణ ప్రవచన కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. ప్రవచనకారుడు సిద్దరామయ్యస్వామి శరణ బసవేశ్వర స్వామి లీలల గురించి వివరించారు. సీమంతం గురించి కథలు, గేయాల రూపంలో చెప్పి ఆకట్టుకున్నారు. బొమ్మలకు సీమంతం చేశారు. మే 10 వరకు జరిగే కార్యక్రమం జరుగుతుందని ఆలయ వంశ పారంపర్య ధర్మకర్తలు రాజ పంపన్న గౌడ్, శివశంకర్‌గౌడ్, సిద్దార్థగౌడ్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.

మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు న్యాయం


కూరగాయల వ్యాపారిని ఓటు అడుగుతున్న నాయకులు

మద్దికెర: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమం కోసం ప్రకటించిన మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని జెడ్పీటీసీ మురళీధర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు కంగాటి శివారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మోమిన్ వీధి, బసవన్న వీధి, ఎస్సీ కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు డాక్టర్ తేజస్విని, సుహాసిని, విజయుడు, వెంకటేశులు, మాజీ ఎంపీపీ మల్లికార్జున, ఆంజనేయులు, బాలచంద్ర, వెంకట్రామి రెడ్డి, ఖాజావలి, కృష్ణ, రామాంజులు, భరత్‌రెడ్డి, నరసింహారెడ్డి పాల్గొన్నారు.


గిరిగెట్లలో మహిళను ఓటేయాలని కోరుతున్న రమ్య

తుగ్గలి: కర్నూలు ఎంపీగా బీవై రామయ్యను, పత్తికొండ ఎమ్మెల్యేగా కంగాటి శ్రీదేవిని గెలిపించాలని కోరుతూ మంగళవారం అమినాబాద్, గిరిగెట్ల, తుగ్గలిలో శ్రీదేవి కుటుంబ సభ్యులు మధుసూదనరెడ్డి, రమ్య, సంధ్య కోరారు. పార్టీ నాయకులతో కలిసి వారు ఇంటింటికి వెళ్లి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రచారంలో పార్టీ నాయకులు పద్మావతి, భూలక్ష్మి, రామాంజనేయులు, హనుమంతు, విష్ణువర్ధనరెడ్డి, రణధీర్‌రెడ్డి, ఫణిభూషణరెడ్డి, పక్కీరప్ప, పురుషోత్తం, దేవరాజు పాల్గొన్నారు.

సంక్షేమ సారథిని ఆశీర్వదించండి

- వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి కంగాటి శ్రీదేవి
- పత్తికొండలో విస్తృత ప్రచారం


పత్తికొండలో పండ్ల వ్యాపారిని ఓటు అడుగుతున్న కంగాటి శ్రీదేవి

పత్తికొండ రూరల్: త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి సంక్షేమ సారథి జగనన్నను మళ్లీ సీఎంగా చేసుకుందామని ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవి కోరారు. మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ, ఎంపీపీ నారాయణదాస్, సర్పంచు కొమ్ము దీపిక, వైస్ సర్పంచు పల్లె కళావతి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సోమశేఖర్‌తో కలిసి హోసూరు రోడ్డు, రాందాస్ నగర్, లక్ష్మీథియేటర్ వెనుక ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. జగనన్న సాయంతో ఇప్పటి వరకు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. ఆశీర్వదించి మళ్లీ గెలిపిస్తే పారదర్శకమైన పాలన అందించి మరింత అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. మళ్లీ కాగితాలకే పరిమితమైన హామీలతో చంద్రబాబు ప్రజల ముందుకొస్తున్నారన్నారు. గతంలో 14ఏళ్లు సీఎంగా పనిచేసిన చంద్రబాబును ప్రజలెవరూ నమ్మడం లేదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యపడిందన్నారు. ఇంటింటికి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగడు, మాజీ వైస్‌ఎంపీపీ పల్లె ప్రతాప్ రెడ్డి, ఎంపీటీసీ నీలకంఠ, రామచంద్ర, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు ఓటుతో బుద్ధి చెప్పండి


కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కంగాటి శ్రీదేవి

తుగ్గలి: ఓట్ల కోసం మోసపూరిత హామీలతో వస్తున్న చంద్రబాబును నమ్మవద్దని, అదే ఓటుతో బుద్ధి చెప్పాలని వైఎస్సార్‌సీపీ పత్తికొండ అసెంబ్లీ అభ్యర్థి కంగాటి శ్రీదేవి ప్రజలకు సూచించారు. మంగళవారం పార్టీ నాయకులు విజయలక్ష్మి, శ్రీనివాసరెడ్డి, మోహన్‌రెడ్డి, చంద్రశేఖరరెడ్డితో కలిసి ఆమె తుగ్గలిలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షే పథకాలను అందించారని, ఆయనకు అండగా నిలవాలని కోరారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను తీసుకొచ్చి ప్రజల ముంగిటకే పాలన తీసుకొచ్చారని, అలాంటి నాయకుడిని మరోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలంటే రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి తనను ఎమ్మెల్యేగా, బీవై రామయ్యను ఎంపీగా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మారెళ్ల బీసీవై పార్టీ నాయకుడు కొలుట్లతో పాటు పలువురు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి శ్రీదేవి కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రామచంద్రారెడ్డి, నాగేష్, జగన్నాథరెడ్డి, పులికొండ, హనుమంతు, మోహన్ రెడ్డి, టీఎండీ హుసేన్, రామచంద్ర, గోపాల్‌రెడ్డి, నాగభూషణరెడ్డి, ఉమామహేశ్వర రెడ్డి, మల్లికార్జునరెడ్డి, చాంద్‌బాషా, మధు, రఘు, దేవరాజు పాల్గొన్నారు.


ప్రచారంలో భాగంగా ఏరూరులో పర్యటిస్తూ ప్రజలకు అభివాదం చేస్తున్న బుసినే విరూపాక్షి

వైఎస్సార్‌సీపీ జెండా మరోసారి ఎగరేద్దాం

- వైఎస్సార్‌సీపీ ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బుసినే విరూపాక్షి
- విరూపాక్షికి బ్రహ్మరథం పట్టిన గుమ్మనూరు గ్రామస్తులు

చిప్పగిరి: ఆలూరు నియోజకవర్గంలో మరోసారి వైఎస్సార్‌సీపీ జెండా ఎగరేద్దామని ఆ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బుసినే విరూపాక్షి అన్నారు. మంగళవారం మండలంలోని గుమ్మనూరు, బంటనహాలు, ఏరూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరారు. మేనిఫెస్టో ప్రతులను అందజేసి ప్రతి హామీని అమలు చేసే నాయకుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఒక్కరేనని, ఆయనను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని కోరారు. టీడీపీ అభ్యర్థులకు ఓటేస్తే సంక్షేమ పథకాలన్నీ ఆగిపోతాయన్నారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు అందాలంటే వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

గుమ్మనూరులో విరూపాక్షికి బ్రహ్మరథం

జగనన్న దయతో ఎమ్మెల్యేగా గెలిచి, ఐదేళ్లు మంత్రి పదవి అనుభవించి వెన్నుపోటు పొడిచి టీడీపీలోకి వెళ్లిన జయరాం స్వగ్రామంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బుసినే విరూపాక్షికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. తామంతా జగనన్న వెంటే ఉన్నామని ప్రచారంలో పాల్గొన్నారు. గ్రామస్తులను ఉద్దేశించి విరూపాక్షి మాట్లాడుతూ తనను గెలిపిస్తే ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్టీ నాయకులు వైకుంఠం మల్లికార్జున చౌదరి, మసాల పద్మజ, జూటూరు మారయ్య, కొండ పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వానికి పట్టం కట్టండి

- వైఎస్సార్‌సీపీ ఆలూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు తెర్నేకల్లు సురేందర్‌రెడ్డి


మేనిఫెస్టో ప్రతులు అందజేసి ఓటు వేయాలని కోరుతున్న తెర్నేకల్లు సురేందర్‌రెడ్డి

దేవనకొండ: జగనన్న ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలని వైఎస్సార్‌సీపీ ఆలూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు తెర్నేకల్లు సురేందర్‌రెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని గుమ్మరాళ్ల, ఐరన్‌బండ బి.సెంటర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరారు. పార్టీ మేనిఫెస్టో ప్రతులను అందించి ప్రతి హామీని అమలు చేస్తామని వివరించారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీగా బీవై రామయ్యను, ఎమ్మెల్యేగా బుసినే విరూపాక్షిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి విరూపాక్షి సోదరుడు వెంకటేష్, జెడ్పీటీసీ సభ్యుడు రామకృష్ణ, పార్టీ మండల కన్వీనర్ తపాల శ్రీనివాసులు, జేసీఎస్ మండల కన్వీనర్ రాజారెడ్డి, తువ్వదొడ్డి మోహన్‌రెడ్డి, పాలకుర్తి హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విరూపాక్షిని గెలిపించాలి


మేనిఫెస్టో ప్రతులను ప్రజలకు అందజేస్తున్న నాయకులు

హొళగుంద: వైఎస్సార్‌సీపీ ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బుసినే విరూపాక్షిని గెలిపించాలని ఆ పార్టీ నాయకుడు బుసినె శ్రీరాములు కోరారు. మంగళవారం ఆయన బళ్లారి మాజీ డిప్యూటీ మేయర్ శశికళ, ఆమె భర్త కృష్ణమోహన్‌తో కలిసి హొళగుందలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి మేనిఫెస్టో ప్రతులను పంపిణీ చేసి, రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు వేసి ఎమ్మెల్యేగా విరూపాక్షిని, ఎంపీగా బీవై రామయ్యను గెలిపించాలని కోరారు. ప్రచారంలో పార్టీ మండల కన్వీనర్ షఫీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చిన నాయకుడు సీఎం జగన్


ప్రచారంలో ఎంపీపీ, జెడ్పీటీసీ

కృష్ణగిరి: ఎన్నికల హామీలను 99 శాతం నెరవేర్చిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకట్రామిరెడ్డి, జెడ్పీటీసీ కేఈ సుభాషిణి అన్నారు. మంగళవారం వారు కోయిలకొండ గ్రామంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆర్‌బీ వెంకట్రాముడు, ఎంపీటీసీ తలారి కృష్ణయ్యతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకే తెచ్చారని, పథకాలను కొనసాగాలంటే రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీగా బీవై రామయ్యను, ఎమ్మెల్యేగా కంగాటి శ్రీదేవిని గెలిపించాలని కోరారు. ప్రచారంలో నాయకులు గోవిందరాజులు, శంకరయ్య, బాలమద్ది, బాలకృష్ణ, బాలు, మధు, ఎంపీటీసీ మురళీధర్ రెడ్డి, మాధవలక్ష్మిరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, మాధవరావు, కృష్ణమూర్తి, నాగరాజు, నవీనపాటి, జయరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి


ప్రచారం చేస్తున్న కంగాటి రామ్మోహన్ రెడ్డి

వెల్దుర్తి(కృష్ణగిరి): రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి కొనసాగాలంటే, తిరిగి సీఎంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రావాలంటే మే 13నాటి ఎన్నికలలో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి ఎంపీగా బీవై రామయ్యను, ఎమ్మెల్యేగా కంగాటి శ్రీదేవిని గెలిపించాలని వైఎస్సార్సీపీ యువనాయకుడు కంగాటి రామ్మోహన్ రెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం ఆయన వెల్దుర్తి మండల పరిధిలోని కొండ ప్రాంతాలైన బాలాపురం, పిక్కిలివాని పల్లె, చిన్న కొలుముల పల్లె, తిమ్మాపురం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి సీఎం జగన్ అమలు చేసిన పథకాలను గుర్తుచేస్తూ, ఆయా గ్రామాలలో రోడ్లు, ఇతరత్రా చేసిన అభివృద్ధిని, కల్పించిన సౌకర్యాలను వివరించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మన రవిరెడ్డి, సచివాలయ కన్వీనర్ల మండల ఇన్‌ఛార్జ్ సమీర్‌కుమార్ రెడ్డి, జెడ్పీటీసీ సుంకన్న, ఆయా, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండలానికి చేరుకున్న నోటు పుస్తకాలు

వెల్దుర్తి(కృష్ణగిరి): వచ్చే విద్యాసంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించే నోటు పుస్తకాలు మంగళవారం మండల కేంద్రానికి చేరుకున్నాయి. ప్రత్యేక వాహనంలో వివిధ మండల కేంద్రాలకు నోటు పుస్తకాలు సరఫరా చేసినట్లు విద్యాశాఖ రూట్ అధికారులు తెలిపారు. వెల్దుర్తి మండలానికి సంబంధించిన అన్ని పాఠశాలలకు సరిపడా నోటు పుస్తకాలను స్థానిక ఏపీఆర్‌డబ్ల్యూఎస్ గురుకులంలో భద్రపరిచినట్లు తెలిపారు. రాబోయే విద్యాసంవత్సరానికి అవసరమైన సామగ్రి మొత్తం పలు దఫాలుగా ప్రభుత్వం ముందే సరఫరా చేయనున్నట్లు తెలిపారు.


పత్తికొండలో కాలిపోతున్న గడ్డివాములు


మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

గడ్డివాములు దగ్ధం

పత్తికొండ రూరల్: స్థానిక ముస్లిం వీధిలోని వరిమళ్లలో రైతులు అరకలమాబు, అచ్చుకట్ల ఆలి పశువుల కోసం వేసుకున్న 3 గడ్డివాములు మంగళవారం దగ్ధమయ్యాయి. గడ్డివాముల నుంచి మంటలు ఎగిసిపడటంతో స్థానికులు ఫైర్‌స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. ఆ సమయంలో పత్తికొండ ఫైర్ ఇంజిన్ దేవనకొండ మండలం నల్లచెలిమలలో మరో అగ్నిప్రమాదాన్ని నియంత్రించేందుకు వెళ్లడంతో ఆదోని నుంచి ఫైర్ ఇంజిన్ వచ్చేలోపు గడ్డివాములు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. సుమారు రూ.2 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధిత రైతులు తెలిపారు.

అమకతాడు గ్రామంలో ..

కృష్ణగిరి: మండల పరిధిలోని అమకతాడు గ్రామంలో మంగళవారం సాయంత్రం రైతు జయరంగుడుకు చెందిన రెండు గడ్డివాములు దగ్ధమయ్యాయి. రహదారిని ఆనుకుని ఉన్న కల్లంలోని గడ్డివాముల్లో మంటలు చెలరేగడం గమనించిన గ్రామస్తులు ఆర్పేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. సమాచారం అందుకున్న డోన్ అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలు ఇతర గడ్డి వాములకు అంటుకోకుండా పూర్తిగా అదుపుచేశారు. గ్రాసం కాలి బూడిద కావడంతో బాధిత రైతు ఆవేదన చెందాడు. విషయం తెలుసుకున్న ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకట్రామిరెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద కారణాలను, నష్టాన్ని విచారించారు.

ఈరోజు

పెద్దహోతూరులో ప్రచారం

ఆలూరు: మండల పరిధిలోని పెద్దహోతూరు గ్రామంలో బుధవారం వైఎస్సార్‌సీపీ కర్నూలు ఎంపీ అభ్యర్థి బీవై రామయ్య, ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బుసినే విరూపాక్షి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారని ఆలూరు సింగిల్ విండో మాజీ చైర్‌పర్సన్ సామ్యారెడ్డి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులతో పాటు పార్టీ కర్నూలు పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు, హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, పార్టీ ఆలూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు తెర్నెకల్లు సురేంద్రరెడ్డి హాజరై ఇంటింటి ప్రచారం చేయనున్నారన్నారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు.

→ **కంగాటి శ్రీదేవి..**

తుగ్గలి: మండల పరిధిలోని చెన్నంపల్లి, రామలింగాయపల్లి, శభాష్‌పురం, రాంపల్లి, పెండేకల్లు రైల్వే జంక్షన్, బొందిమడుగుల గ్రామాల్లో బుధవారం వైఎస్సార్‌సీపీ పత్తికొండ అసెంబ్లీ అభ్యర్థి కంగాటి శ్రీదేవి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు పార్టీ మండల, సచివాలయ అధ్యక్షులు నాగేష్, హనుమంతు తెలిపారు.

→ **కృష్ణగిరి:** మండల పరిధిలోని ఎర్రబాడు, మల్లాపురం గ్రామాల్లో బుధవారం ఉదయం, పోతుగల్లు గ్రామంలో సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆర్బీ వెంకట్రాముడు తెలిపారు. ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకట్రామిరెడ్డి, జెడ్పీటీసీ కేఈ సుభాషిణి ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతారన్నారు.

→ వెల్దుర్తిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ నాయకుడు కంగాటి రామ్మోహన్ రెడ్డి బుధవారం కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు బొమ్మన రవిరెడ్డి తెలిపారు.

ప్రశాంత జీవనం గడపాలి

కృష్ణగిరి: ఎన్నికల వేళ గొడవలకు దూరంగా ఉంటూ ప్రశాంత జీవనం గడపాలని సీఐ సురేష్ కుమార్ రెడ్డి సూచించారు. మంగళవారం ఆయన ఎస్‌ఐ చంద్రశేఖర్ రెడ్డితో కలిసి మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామంలోని పోలింగ్ బూత్‌లను, సౌకర్యాలను, భద్రత కల్పించాల్సిన అంశాలను పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై రోడ్డు ప్రమాదాలు, ఆస్తి తగాదాలు, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.


మాట్లాడుతున్న సీఐ సురేష్‌కుమార్‌రెడ్డి

అవకాశం ఇవ్వండి..అభివృద్ధి చేస్తా


ఓటు వేయాలని కోరుతున్న పి.రామచంద్రయ్య

కృష్ణగిరి: తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే సమస్యల పరిష్కారంతోపాటు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఇండియా కూటమి పత్తికొండ అసెంబ్లీ అభ్యర్థి పి రామచంద్రయ్య కోరారు. మంగళవారం ఆయన బోయబొంతిరాళ్ల, ఆలంకొండ, కంబాలపాడు, లక్కసాగరం, లాల్‌మాన్‌పల్లె, సీహెచ్ ఎర్రగుడి, బాపన్‌దొడ్డి, కృష్ణగిరి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కంకి కొడవలిపై ఒక ఓటు వేసిన తనను ఎమ్మెల్యేగా, హస్తం గుర్తుపై మరో ఓటు వేసి ఎంపీగా రాంపుల్లయ్య యాదవ్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. సీపీఐ, సీపీఎం, అనుబంధ సంఘాల ప్రజాప్రతినిధులు, నాయకులు గిడ్డయ్య, లెనిన్‌బాబు, రవిమోహన్, ఖలీల్, విరూపాక్షి, నాగేంద్రయ్య, శరత్‌కుమార్, నాగరాజు, వెంకట్రాముడు పాల్గొన్నారు.

వామపక్షాల ప్రచారం

వెల్దుర్తి(కృష్ణగిరి): ఇండియా కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు రాంపుల్లయ్య యాదవ్, రామచంద్రయ్యలను గెలిపించాలని కోరుతూ సీపీఐ, సీపీఎం, అనుబంధ సంఘాల మండల నాయకులు మంగళవారం ప్రచారం నిర్వహించారు. సీపీఐ మండల కార్యదర్శి టి కృష్ణ ఆధ్వర్యంలో వెల్దుర్తి పట్టణంలో, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మునెప్ప ఆధ్వర్యంలో బుక్కాపురం, పుల్లగుమ్మి గ్రామాల్లో ప్రచారం చేశారు. నాయకులు రెహమాన్, రామాంజనేయులు, చిన్నమాదులు, సత్యరాజు, రాజు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


ప్రజలను చైతన్యం చేయండి


ముత్తుకూరులో సమావేశమైన నాయకులు, కార్యకర్తలు

ఆస్పరి: ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన మంచిని వివరించి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఓటేసేలా ప్రజలను చైతన్యం చేయాలని జెడ్పీటీసీ సభ్యుడు దొరబాబు కోరారు. మంగళవారం మండలంలోని అట్టెకల్లు, బిల్లేకల్లు, ముత్తుకూరు, పుటకలమర్రి, వలగొండ గ్రామాల్లో బూత్ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో పార్టీ నాయకులు సుంకర రామాంజనేయులుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం చేసిన మేలును ఇంటింటికి వెళ్లి వివరించి ఎంపీ అభ్యర్థి బీవై రామయ్యకు, ఎమ్మెల్యే అభ్యర్థి బుసినె విరూపాక్షికి ఓటేయాలని కోరాలన్నారు. సమావేశంలో నాయకులు కట్టెల గోవర్ధన, పెద్దయ్య, బసవరాజు, తోయజాక్షప్ప, దత్తాత్రేయరెడ్డి, కేశవరెడ్డి, పాండు, రాజశేఖర్, ప్రకాష్ పాల్గొన్నారు.

సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకం

- ఆర్ఓ రాము నాయక్


మాట్లాడుతున్న రాము నాయక్

ఆలూరు రూరల్: ఎన్నికల విధుల్లో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమని ఆలూరు అసెంబ్లీ ఎన్నికల అధికారి రాము నాయక్ తెలిపారు. మంగళవారం ఆయన తహసీల్దార్ కార్యాలయంలో మాట్లాడారు. నియోజకవర్గంలోని 294 పోలింగ్ కేంద్రాల పరిధిలో 28 రూట్లకు 28 మంది సెక్టోరల్ అధికారులను నియమించామన్నారు. ఎన్నికల ప్రక్రియను అబ్జర్వర్ పరిశీలిస్తున్నారని, అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు. కుల, మత ప్రస్తావన లేకుండా ప్రచారం నిర్వహించుకోవాలన్నారు. మే 6, 7, 8 తేదీల్లో స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఐదు ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నామన్నారు. ఎన్నికల విధులకు హాజరయ్యే పీఓలు, ఏపీఓ, ఓపీలతో పాటు ఇతర సిబ్బంది ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలన్నారు. ఇదే తేదీల్లో 80 ఏళ్లకు పైబడిన వృద్ధులు, వికలాంగులకు హోం ఓటింగ్ కూడా నిర్వహిస్తామన్నారు. నియోజకవర్గంలో 897 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు, 272 మంది సర్వీస్ ఓటర్లు, 114 మంది 80 ఏళ్లకు పైబడి వారు, 114 మంది వికలాంగ ఓటర్లు ఉన్నట్లు గుర్తించామన్నారు.